జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం 7, మార్చి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# ప్రజల అభివృద్ధికి పాటుపడండి

**- కల్వకుంట్ల తారక రామారావు**

**- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దీవి రెడ్డి సుధీర్ రెడ్డి**



ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి: మూసి పరివాహక ప్రాంత ప్రజల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలకు వ్యతిరేకంగా ప్రియతమ నాయకులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా, మన తెలంగాణ భవిష్యత్తు, టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు మరియు ఇతర టిఆర్ఎస్ పార్టీ నాయకత్వంతో కలిసి మన నాగోల్ డివిజన్ పరిధిలో పార్టీ హయాంలో నిర్మించిన దేశంలోనే అతిపెద్ద సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ మరియు నాగోల్ లో అభివృద్ధి చేసిన

3లో..



# అధికారుల పరిపాలన లోపం!

**మౌలిక సదుపాయాల కల్పనలో వైఫల్యం**
**మేడ్చల్ సర్కిల్ పరిధిలో అడుగడుగునా ఇబ్బందులు**
**అధికారులపై మండిపడుతున్న స్థానికులు**



మేడ్చల్, మార్చి 6 (ప్రజాజ్యోతి):
మేడ్చల్ సర్కిల్ పరిధిలో ప్రజలకు అధికారులు మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలవ ఓయ్యారా అంటే అవుననే చెప్పాలి. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నచ౦దంగా క్షేత్రస్థాయిలో పరిస్థితి ఉందని స్థానిక ప్రజలు అధికారులపై మండిప డుతున్నారు. రోడ్లపై గుంతలు, పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు,

5లో..

# మార్చ్ 8 న తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా పాన్ఐఐటీ హైదరాబాద్ సమ్మిట్





**- టెక్నాలజీ, పాలన, పరిశ్రమల రంగాల్లో జాతీయ నాయకులు ఒకే వేదికపై**

శేరిలింగంపల్లి,మార్చి 06 (ప్రజాజ్యోతి): భారతదేశంలోని అన్ని 23 ఇండియన్ ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి)ల పూర్వ విద్యార్థులను ప్రతినిధ్యం వహించే అంబ్రెల్లా సంస్థ పాన్ ఐఐటి అలువి ్న ఇండియా,మార్చి 8, 2026న మధాపూర్‌లోని ది వెస్టిన్ హైదరాబాద్ మైండ్‌స్పేస్‌లో పాన్ఐఐటి హైదరాబాద్ సమ్మిట్ 2026" ను నిర్వహించనుంది.ఈ సమ్మిట్‌ను తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించి, ప్రారంభోపన్యాసం చేయనున్నారు. ఈ సందర్భంగా ఆయన పాత,కొత్త ఐఐటి ల మధ్య సమన్వయం అవసరాన్ని ప్రస్తావిస్తూ,సంయుక్త పరిశోధన, మెంటర్‌షిప్ ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న విద్యా సంస్థల మధ్య అంతరాలను తగ్గించి, సమిష్టి ప్రగతిని వేగవంతం చేయాల్సిన

2లో..




# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

**- చేవెళ్ల అడిషనల్ జిల్లా జడ్జి బృంగి శ్రీనివాసులు**

**- చేవెళ్ల బార్ అసోసియేషన్‌లో మహిళా దినోత్సవ వేడుకలు**

చేవెళ్ల, మార్చి 06 (ప్రజా జ్యోతి): మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుండి సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని చేవెళ్ల అడిషనల్ జిల్లా జడ్జి బృంగి శ్రీనివాసులు అన్నారు.

# ప్రజాభవన్‌లో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక

**- 99 రోజుల కార్యాచరణ సదస్సులో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**



# మార్చ్ 8 న తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా పాన్ఐఐటీ హైదరాబాద్ సమ్మిట్

### - టెక్నాలజీ, పాలన, పరిశ్రమల రంగాల్లో జాతీయ నాయకులు ఒకే వేదికపై

**శేరిలింగంపల్లి,మార్చి 06 (ప్రజాజ్యోతి):** భారతదేశంలోని అన్ని 23 ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి)ల పూర్వ విద్యార్థులను ప్రతినిధ్యం వహించే అంబ్రెల్లా సంస్థ పాన్ ఐఐటి అలుమ్ని ఇండియా,మార్చి 8, 2026న మధాపూర్‌లోని ది వెస్టిన్ హైదరాబాద్ మైండ్‌స్పేస్‌లో పాన్ఐఐటి హైదరాబాద్ సమ్మిట్ 2026" ను నిర్వహించనుంది.ఈ సమ్మిట్‌ను తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించి, ప్రారంభోపన్యాసం చేయనున్నారు. ఈ సందర్భంగా ఆయన పాత,కొత్త ఐఐటి ల మధ్య సమన్వయం అవసరాన్ని ప్రస్తావిస్తూ,సంయుక్త పరిశోధన, మెంటర్‌షిప్ ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న విద్యా సంస్థల మధ్య అంతరాలను తగ్గించి, సమిష్టి ప్రగతిని వేగవంతం చేయాల్సిన అవసరాన్ని వివరించనున్నారు.కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రత్యేక ప్రసంగం చేయనున్నారు.వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో సాంకేతికత పాత్ర, అలాగే శక్తి భద్రత మరియు రక్షణ రంగంలో స్వదేశీ ఉత్పత్తి (అత్మనిర్భర్ భారత్)లో ఐఐటి ల పాత్రపై ఆయన దృష్టి సారించనున్నారు.తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ రావు, ఐఏఎస్, స్వయంగా ఒక ఐఐటి పూర్వ విద్యార్థి, రాష్ట్రాన్ని గ్లోబల్ టెక్నాలజీ,ఇన్నోవేషన్ కేంద్రంగా తీర్చిదిద్దే తెలంగాణ ప్రభుత్వ దూరదృష్టిని పంచుకోనున్నారు.ఈ కార్యక్రమంలో పాన్ఐఐటిఅలుమ్ని ఇండియా,చైర్మన్ ప్రభాత్ కుమార్, ఐఆర్ ఎస్,






సమ్మిట్ కన్వీనర్ సుధాకర్ గాండే, జనరల్ సెక్రటరీ అశోక్ కుమార్ పాల్గొని సభను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.అలాగే పలువురు ప్రముఖ ఐఏఎస్ అధికారులు, ప్రభుత్వ నాయకులు కూడా ఈ సమ్మిట్‌లో పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. వారిలో శ్రీ సునిల్ కుమార్ బర్న్వాల్, ఐఏఎస్, సీఈవో, నేషనల్ హెల్త్ అథారిటీ,సంజయ్ కుమార్,ఐఏఎస్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ (గ్రామీణాభివృద్ధి),అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి కార్యాలయానికి ప్రత్యేక కార్యదర్శి, భావేష్ మిశ్రా,ఐఏఎస్,స్పెషల్ సెక్రటరీ (ఐటి ఢ ఎలక్ట్రానిక్స్),తెలంగాణ ప్రభుత్వం,నవీన్ మిట్టల్, ఐఏఎస్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ (ఎనర్జీ), తెలంగాణ ప్రభుత్వం ఉన్నారు.

# శివానగర్‌లో కాశీ శివలింగేశ్వర ఆలయం 37వ వార్షికోత్సవం ఘనంగా మహారుద్రాభిషేకం

### - ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న జంపన ప్రతాప్



**బోయిన్‌పల్లి, మార్చి 06 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డు రెండవ వార్డు శివానగర్‌లోని కాశీ శివలింగేశ్వర స్వామి దేవాలయం 37వ వార్షికోత్సవాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మహా రుద్రాభిషేకం, మహారుద్ర హోమం, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, గంగపుత్ర సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో దాతల నుండి విరాళాలు స్వీకరించకుండా, హుండీ ఏర్పాటు చేయకుండా ఆలయ కమిటీ సభ్యులు ఆలయాన్ని అభివృద్ధి చేసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గడప రాములు, ఉపాధ్యక్షులు మాడుగుల జనార్ధన్, ప్రధాన కార్యదర్శి ముఠా ఐలయ్య, దుర్గయ్య, బాలరాజ్, మల్లేష్, చిన్నరాజు, దాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో '99 రోజుల కార్యాచరణ ప్రణాళిక'కు శ్రీకారం

### - చెత్త నిర్మూలనకు ప్రత్యేక చర్యలు
### - పారిశుధ్యం, ప్రజా సేవలకు ప్రాధాన్యం
### - మున్సిపల్ కమిషనర్ వెంకటేశం



**చేవెళ్ల, మార్చి 06 (ప్రజా జ్యోతి):**తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు చేవెళ్ల పురపాలక సంఘంలో '99 రోజుల కార్యాచరణ ప్రణాళిక' ప్రారంభ సమావేశం శుక్రవారం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, వైస్ చైర్ పర్సన్ రాములు, వివిధ వార్డుల కౌన్సిలర్లు, మెప్మా సంఘ మహిళలు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రజలు, మున్సిపల్ సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటేశం మాట్లాడుతూ.. పురపాలక సంఘ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం, పౌర సేవలను మరింత సమర్థవంతంగా అందించడం ఈ కార్యాచరణ ప్రణాళిక ప్రధాన లక్ష్యమని తెలిపారు. రోడ్ల వెంట, కాలనీలలో పేరుకుపోయిన చెత్తను తొలగించడం వంటి పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని చెప్పారు. అలాగే ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పారిశుధ్య కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించేందుకు 2కే, 5కే రన్ కార్యక్రమాలను కూడా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, మేయర్లు, చైర్‌పర్సన్‌లకు '99 రోజుల కార్యాచరణ ప్రణాళిక'పై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. అనంతరం సమావేశంలో '99 రోజుల కార్యాచరణ ప్రణాళిక' కార్యక్రమంపై ప్రతిజ్ఞ చేయించారు.తదుపరి మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్‌ను సందర్శించి పారిశుధ్య పనులను పరిశీలించారు.

**18 వ వార్డులో పర్యటించిన మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ చైర్మన్**

చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 18 వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, 15 వార్డు కౌన్సిలర్ బండారు శైలజా ఆగిరెడ్డితో కలిసి 18 వార్డు కౌన్సిలర్ మంగలి కళ్యాణి యాదగిరి పర్యటించారు. డ్రైనేజి సమస్య, రోడ్ల సమస్య ఎక్కువగా ఉందని వారి దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా ఇండ్లు లేక ఇబ్బందులు పడుతున్నామని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని, ఎమ్మెల్యే కాలె యాదయ్య సహకారంతో ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాఘవేందర్ వాడు ప్రజలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని అభినందించిన కాంగ్రెస్ నాయకులు



**కుత్బుల్లాపూర్ మార్చ్ 6(ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు (ప్రజా వ్యవహారాలు) . వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా, వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి మరియు అధికార ప్రతినిధి డీసీసీ మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేసి, వారి రాజకీయ ప్రయాణం మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ ముదిరాజ్,మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల సంజీవరెడ్డి,కే ఏం గౌరీష్,బట్ట పాలకృష్ణ,గడ్డం రాజేందర్ రెడ్డి,మన్నే రాజు, లక్ష్మ రెడ్డి,మైసిగారి శ్రీనివాస్, రషీద్, ఆలేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో మౌలిక వసతులను అభివృద్ధి పరుస్తా: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ మార్చ్ 6(ప్రజా జ్యోతి )** 132 - జీడిమెట్ల డివిజన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిజాంపేట్ సర్కిల్ భగత్ సింగ్ నగర్ ఐడిపిఎల్ వర్కర్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలసి కాలనీలోని మురుగునీటి ఔట్ లైన్, బీటీ రోడ్డు మరమ్మత్తు పనుల వంటి సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. గత 12 ఏళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని అన్ని ప్రాంతాలలో కోట్లాది రూపాయిల నిధులు వెచ్చించి అభివృద్ధి పరచామని, రానున్న రోజుల్లో కూడా కుత్బు ల్లాపూర్ నియోజక వర్గంలోని అన్ని ప్రాంతాలలో మౌలిక వసతులను మరింత అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు టీ. శ్రీనివాస రావు, కోశాధికారి ఎస్వీఎన్ వాసు కుమార్, కాలనీ వాసులు ఎస్.మధు, బి.యాదగిరి, కేశవ రావు, రాఘవేంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మ్యాన్ హోల్ పట్టించుకోని అధికారులు

### - మ్యాన్ హోల్ కు మరమ్మత్తులు చేపట్టాలని వాహనదారుల డిమాండ్

**మేడ్చల్, మార్చి 6 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ డివిజన్ పరిధిలోని జాతీయ రహదారి 44 నుండి తహశీసిల్దార్ కార్యాలయానికి వెళ్లే ప్రధాన మార్కెట్ రోడ్డు దారిలో ప్రమాదకరంగా ఉన్న మ్యాన్ హోల్ తో వాహనదారులు అవస్థలు పడుతున్నారు.ఈ దారిలో ఈ మ్యాన్ హోల్ ప్రమాదకరంగా ఉన్నప్పటికీ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ దారి గుండానే మేడ్చల్ రైల్వే స్టేషన్,తాహశీల్దార్ కార్యాలయం,ఎక్సైజ్ పోలీస్ స్టేషన్,ఏసీపీ ఆఫీసు,పాస్ పోర్ట్ ఆఫీస్,నూతనంగా మంజూరైన జిల్లా రిజిస్ట్రేషన్,సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసులకు సైతం వెళ్లాల్సి వస్తుంది.అయినప్పటికీ ఈ దారిలో ప్రమాదకరంగా మ్యాన్ హోల్ గత కొన్ని రోజులుగా తెరిచి ఉన్నప్పటికీ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి.ఈ దారి గుండా వెళ్తున్న పలువురు వాహనదారులు,పాదచారులు ఈ మ్యాన్ హోల్ వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రతినిత్యం వందలాది వాహనాలు,జనాలతో ఈ దారి రద్దీగా ఉంటుంది.ఇటీవలే ఈ దారి గుండా వెళ్తున్న ఓ నూతన కారుకు మ్యాన్ హోల్ పై ఉన్న బిళ్ళ తగిలి బంపర్ డ్యామేజ్ జరిగినట్లుగా స్థానికులు తెలిపారు.ఇప్పటికైనా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వెంటనే స్పందించి సదరు మ్యాన్ హోల్ కు మరమ్మతులు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



# ప్రతి కాలనీలో బస్తీ బాట

**- ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి**

**- మల్లాపూర్ ఉమ్మడి డివిజన్ లో పరమేశ్వర్ రెడ్డి బస్తీబాట**



**ఉప్పల్ మార్చి 6 ప్రజా జ్యోతి** ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని కాలనీలలో బస్తీ బాట కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లుగా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు కాలనీలలో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బస్తీబాట కార్యక్రమాన్ని చేపట్టినట్లుగా చెప్పారు కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ పరమేశ్వర రెడ్డి బస్తీబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మల్లాపూర్ ఉమ్మడి డివిజన్, శక్తిసాయి నగర్ డివిజన్ లలోని బ్రహ్మపురి కాలనీ, జన్నురం కాలనీ, చండియా నగర్, తదితర కాలనీలలో పర్యటించి నేరుగా ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కాలనీవాసులు తాగునీరు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు వంటి మౌలిక సమస్యలను పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తెచ్చారు. పై సమస్యలతో పాటు డ్రైనేజీ, రోడ్ల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు బస్తీలలో పర్యటించి క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కరించడానికి బస్తీబాట కార్యక్రమాన్ని చేపట్టినట్లుగా పరమేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ ,మాజీ కార్పొరేటర్ సింగి రెడ్డి ధన్ పాల్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు సీత రామ్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ ఎస్ వి కిట్టు,బెల్లం గట్టియ్య , దంతురి రాజు కోయగూర బాలరాజ్ మక్తల బాలరాజ్ సురేష్ బెల్లం శ్రీను జెమిలా బేగం మధుసూదన్ రెడ్డి సద్గుణ జానీ భాయ్ పార్వతాలు శ్రీనివాస్ రాజేష్ శ్రీకాంత్ రెడ్డి ఫిరోజ్ శైలజ విజయ్ చారి ఉపేందర్ సాయి టిల్లు సాయి జయంత్ మని నాయకులు మరియు బ్రహ్మపూర్ణి కాలనీ జనూర్ నగర్ చెండియా నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు

# ఓనర్ గారి అమ్మాయి వెబ్ సిరీస్



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** ఫణిగిరి కాలనీ లక్ష్మీ నరసింహ స్వామి గుడిలో పలు సినిమాల సినిమాటోగ్రాఫర్ సుధాకర్ ఆధ్వర్యంలో మొదలువ్వబోతున్న పలు వెబ్ సిరీస్ పూజ కార్యక్రమంలో పాల్గొన్న చైతన్యపురి బిఆర్ఎస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా ఓనర్ గారి అమ్మాయి వెబ్ సిరీస్ కథను డైరెక్టర్ కి అందజేసి నటులకు, టీమ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి , అజయ్, లక్ష్మణ్, నిరంజన్,జలంధర్, నరేష్, శ్రీధర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## చిల్కానగర్లో హ్యాండ్ బోరులు బాగు చేయించి ప్రజలకు అందుబాటులో తెచ్చిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జల్లి మోహన్



**ఉప్పల్ మార్చ్ 6 ప్రజా జ్యోతి** జల్లి మోహన్ ఆధ్వర్యం లో చిలుకానగర్ డివిజన్ పరిధిలో మహిళా భవన్ లైన్ లో కొట్టే బోర్ గత కొన్ని నెలలుగా పనిచేయడం లేదని బస్తీ వాసులు బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు జల్లి మోహన్ దృష్టికి తీసుకురావడం తో వారు 10 వేల రూపాయల ఖర్చు తో బోర్ ని బాగు చేయించడం జరిగింది. కాలనీ వాసులు జల్లి మోహన్ కు కృతజ్ఞతలు తెలిపారు. జల్లి మోహన్ మాట్లాడుతూ కాలనీ లో ఎలాంటి సమస్యలు ఉన్నా నా దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడూ ముందుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ నాయకులు మాస శేఖర్,ధనుంజయ్ చారి బాలయ్య,జల్లి భారత్ ,నందు , ఫారినా బేగం, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**- జిఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ గుడి మధుసూదన్ రెడ్డి**



**ఉప్పల్ మార్చ్ 7 ప్రజా జ్యోతి** అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మహిళలతో కలిసి కేక్ కట్ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వరల్డ్ ఉమెన్స్ డే సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రెడ్డి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలు జిహెచ్ఎంసి మహిళా సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలకు టిఫిన్ బాక్సులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. అలాగే మహిళలు రాజకీయాల్లో కూడా చురుకుగా పాల్గొని నాయకత్వ స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. మహిళల అభివృద్ధి కోసం భవిష్యత్తులో కూడా ఇలాంటి మంచి కార్యక్రమాలు మరింతగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు అనసూయ రెడ్డి, సుభద్ర, అండాలు, లక్ష్మీ, సత్యవతి, సువర్ణ, రేణుక, ఉమా, మౌనిక, చంద్రకళ, అంజలి, శారద, ప్రేమలత, సరిత, వెంకటమ్మ, హసీనాబేగం, సావిత్రి జిహెచ్ఎంసి మహిళా సిబ్బంది చిలుకానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని మహిళ దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

**- చేవెళ్ల అడిషనల్ జిల్లా జడ్జి బృంగి శ్రీనివాసులు**

**- చేవెళ్ల బార్ అసోసియేషన్‌లో మహిళా దినోత్సవ వేడుకలు**




**చేవెళ్ల, మార్చి 06 (ప్రజా జ్యోతి):** మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుండి సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని చేవెళ్ల అడిషనల్ జిల్లా జడ్జి బృంగి శ్రీనివాసులు అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని చేవెళ్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన 113వ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో చేవెళ్ల అడిషనల్ జిల్లా జడ్జి బృంగి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. మహిళలకు సరైన అవకాశాలు కల్పిస్తే వారు తమ ప్రతిభను చాటుతూ దేశ అభివృద్ధికి తోడ్పడగలరని ఆయన పేర్కొన్నారు.సూపరింటెండెంట్ ఇందిరా మాట్లాడుతూ.. మహిళలు విద్య, వైద్యం, రాజకీయం, క్రీడలు తదితర రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని తెలిపారు. అవని నుంచి అంతరిక్షం వరకు మహిళలు తమ ప్రతిభను చాటుతున్నారని చెప్పారు. ఆడపిల్లలకు విద్యార్థి దశ నుంచే తల్లిదండ్రులు సరైన ప్రోత్సాహం అందిస్తే వారు మరింత ఉన్నత స్థానాలకు చేరుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కృష్ణ గౌడ్, ముకురం నర్సిములు, జనరల్ సెక్రటరీ మహేష్ గౌడ్, మహిళా న్యాయవాదులు మాధురి, రోజా రెడ్డి, ప్రవీణ, పూజ, లోకేశ్వరి, మీనా, ఏఓ స్వరూప, సూపరింటెండెంట్ కృష్ణవేణి, కోర్టు సిబ్బంది మాధురి, కవిత, భావన, జ్యోతి, హరిత, ప్రశాంతి, అనసూయ, సరస్వతి, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



# అల్వాల్ సఫీ మసీదులో ఇఫ్తార్ విందు

**- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొనడం**



**అల్వాల్ మార్చ్ 6 (ప్రజా జ్యోతి)** వెంకటాపురం డివిజన్‌లోని ఆర్టీసీ కాలనీ, బుర్హాని హౌసింగ్ సొసైటీలో ఉన్న సఫీ మసీదులో దావూదీ బోరాస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు మహమ్మద్ అలీ గారు, మల్కాజ్‌గిరి నియోజకవర్గ శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి గారు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారు ముస్లిం సోదరులకు పండ్లు, ప్రత్యేక భోజన విందు ఏర్పాటు చేశారు. అలాగే ముస్లిం మత పెద్దలు, ఇమామ్‌లు, మౌజన్‌లతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులు నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు నిర్వహిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేయడం ఆధ్యాత్మికతకు నిదర్శనమని కొనియాడారు. రంజాన్ పర్వదినం సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవం, సహనానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.ముస్లింల సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే తెలిపారు. రంజాన్ మాసంలో ముస్లింల సౌకర్యార్థం దుకాణాలు ఎక్కువ సమయం తెరిచి ఉండేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. అదేవిధంగా ముస్లింలకు అందే రంజాన్ తోఫా, ఇఫ్తార్ విందులకు నజరానా అందేలా కృషి చేశామని, అలాగే మొహరం పండుగ సందర్భంగా అసుర్ ఖానా (పీర్ల కొట్టం) లబ్ధిదారులకు మొదటిసారిగా పారితోషికం అందేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధే తన ధ్యేయమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు శ్రీమతి సబితా అనిల్ కిషోర్ గౌడ్, శాంతి శ్రీనివాస్ రెడ్డి, జగదీష్ గౌడ్, మురుగేష్, బీఆర్ఎస్ నాయకులు రావుల అంజయ్య, జీకే హనుమంతరావు, అమినుద్దీన్, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్ పాల్గొన్నారు.



# ప్రజల అభివృద్ధికి పాటుపడండి


## - కల్వకుంట్ల తారక రామారావు
## - ఎల్బీనగర్ ఎమ్మెల్యే దీవి రెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** మూసి పరివాహక ప్రాంత ప్రజల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలకు వ్యతిరేకంగా ప్రియతమ నాయకులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా, మన తెలంగాణ భవిష్యత్తు, టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు మరియు ఇతర టిఆర్ఎస్ పార్టీ నాయకత్వంతో కలిసి మన నాగోల్ డివిజన్ పరిధిలో పార్టీ హయాంలో నిర్మించిన దేశంలోనే అతిపెద్ద సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ మరియు నాగోల్ లో అభివృద్ధి చేసిన మూసి నది పరిసర ప్రాంతాల సందర్శన కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే బ్రిడ్జిలు మరియు చెక్ డ్యాంలు కట్టి, బ్రిడ్జీల కింద నీరు పారేలా, టూరిజంకు ప్రోత్సాహం అందేలా మూసీని సుందరంగా తీర్చి దిద్దేలా సిద్ధం చేశామని, ఇకనైనా మిగిలి ఉన్న కొంత న్యూ పనులను పూర్తి చేసి, కిందకు మంచి నీరు పారేలా, రైతన్నలకు లాభమయ్యేలా చేయాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎల్బీనగర్ శాసనసభ్యులు సుధీర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న తప్పుడు నిర్ణయాల వల్ల మూసీ నది పరివాహక ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని, టిఆర్ఎస్ హయాంలో ఇల్లులు కూల్చకుండా, భూములు లాక్కోకుండా మూసి నది సుందరీకరణ పనులు చేశామని గుర్తుచేసారు. ప్రజలకు ఉపయోగపడే ఆలోచనలతో ముందుకు సాగితే అభివృద్ధి జరుగుతుందని, అలా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పిచ్చి మూర్ఖత్వంతో ప్రజలను ఇబ్బంది పెడుతుంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.మూసి పరివాహక ప్రాంత ప్రజల కన్నీరు చూసి చలించి, వారి పక్షాన పోరాటానికి విచ్చేసిన కేటీఆర్ ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన పార్టీ నాయకత్వానికి అందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమాలలో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ఇంచార్జిలు, మాజీ కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, నాయకులు, మహిళా నాయకురాళ్లు, ఉద్యమకారులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల వారు, కార్యవర్గ సభ్యులు, మూసి పరివాహక ప్రాంత ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు

# రాళ్లవారి పంచాంగాన్ని ఆవిష్కరించిన శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వామి

## శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠంలో ఘనంగా ఆవిష్కరణ



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 06 (ప్రజాజ్యోతి)** ఎల్బీనగర్ నియోజకవర్గం కుంట్లూరు డివిజన్ పరిధిలోని జయప్రకాష్ నగర్ కాలనీకి చెందిన సిద్ధాంత శిరోమణి, మహానంది పురస్కార గ్రహీత, ప్రముఖ సిద్ధాంతి, పురోహితులు,జ్యోతిష్య పండితులు,వాస్తు జ్యోతిర్విద్య విశారద ఎదునోజు నరసింహాచార్య సిద్ధాంతి ప్రియ శిష్యుడు రాళ్ల శివరామచార్యులు చే గుణించబడిన శ్రీ పరాభవ నామ సంవత్సర రాళ్లవారి పంచాంగం ను కడప జిల్లా బ్రహ్మంగారిమఠం కంది మల్లయ్య పుర మహాసంస్థానం జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠంలో 8వ తరం 12వ పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాముల వారి పట్టాభిషేకం సందర్భంగా రాళ్లవారి పంచాంగాన్ని ఆయన చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సిద్ధాంతి రాళ్ల శివ రామాచార్యులు మాట్లాడుతూ గుణింపబడిన శ్రీ పరాభవ నామ సంవత్సర రాళ్లవారి పంచాంగం కాలజ్ఞాన తత్వవేత్త, భవిష్యత్తులో జరగబోయే సంఘటనలను తన దివ్య దృష్టితో ముందుగానే వీక్షించి లోకానికి చాటి చెప్పిన మహనీయులు శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి సమక్షంలో మఠాధిపతులు ఆవిష్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. స్వామివారి కరుణ కటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నాను అన్నారు.ఆయన సేవలను గుర్తించిన ఓ సంస్థ ఇటీవల వరంగల్ పట్టణంలో మహానంది పురస్కారం అందజేసి ఘనంగా సత్కరించారు. ఎంత ఎదిగిన ఒదిగి ఉండే సంస్కారం సిద్ధాంతి రాళ్ల శివరామచార్యుల కి సొంతం కావడం కోస మెరుపు. భవిష్యత్తులో ఆయన చేతుల మీదుగా మరిన్ని నూతన పంచాంగాలు ఆవిష్కరించి జన్మనిచ్చిన గడ్డకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరుకుందాం.

# తిరుమలగిరిలో హెల్మెట్ బ్యాంక్ కార్యక్రమం

## -- రోడ్డు భద్రతపై ట్రాఫిక్ పోలీసుల అవగాహన
## ఏసీపీ శంకర్ రాజు పర్యవేక్షణలో




**అల్వాల్ మార్చ్ 6 (ప్రజా జ్యోతి)** అల్వాల్, తిరుమలగిరి:రోడ్డు ప్రమాదాలను తగ్గించడంతో పాటు వాహనదారుల్లో భద్రతా చైతన్యం పెంపొందించేందుకు తిరుమలగిరి ట్రాఫిక్ పోలీసులు "హెల్మెట్ బ్యాంక్" కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్లపై ప్రయాణించే సమయంలో హెల్మెట్ ధరించడం ఎంత ముఖ్యమో ప్రజలకు వివరించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం డీసీపీ లక్ష్మి ట్రాఫిక్ అడిషనల్ సూచనల మేరకు, ఏసీపీ శంకర్ రాజు పర్యవేక్షణలో నిర్వహించబడింది. కార్యక్రమంలో సీఐ శంకరయ్య, నాయక్ పాల్గొని ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాపాయ ప్రమాదాల నుండి ఎలా రక్షణ పొందవచ్చో వివరించారు.హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం ప్రమాదకరమని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని పోలీసులు సూచించారు. ఈ సందర్భంగా కొంతమందికి హెల్మెట్లు అందజేసి "హెల్మెట్ బ్యాంక్" ద్వారా భద్రతా సందేశాన్ని ప్రజల్లో విస్తరింపజేశారు.ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, వాహనదారులు మంచి స్పందన తెలిపి ట్రాఫిక్ పోలీసుల ప్రయత్నాన్ని అభినందించారు. ఈ కార్యక్రమం ట్రాఫిక్ అదనపు డీసీపీ లక్ష్మి గారి ఆదేశాల మేరకు, ఏసీపీ శంకర్ రాజు పర్యవేక్షణలో, అల్వాల్ సీఐ శంకరయ్య, నాయిక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాలను రక్షించుకోవచ్చని అవగాహన కల్పించారు.

# అల్వాల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

## మాజీ జిహెచ్ఎంసి కో ఆప్షన్ నెంబర్ గొట్టిముక్కుల జ్యోతి శ్రీనివాస్ గౌడ్



**అల్వాల్ మార్చ్ 6 (ప్రజా జ్యోతి)** అల్వాల్ ప్రభుత్వ ఆసుపత్రిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గొట్టిముక్కుల జ్యోతి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మరియు ఆస్పత్రి సిబ్బంది కలిసి మహిళా దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు.కార్యక్రమంలో డాక్టర్ శైలజ, డాక్టర్ సుజనా ఆస్పత్రి సిబ్బందిని ఘనంగా సత్కరించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని, భయపడకుండా తమ హక్కులను కాపాడుకోవాలని నిర్వాహకులు సూచించారు.ఈ కార్యక్రమంలో జ్యోతి శ్రీనివాస్ గౌడ్, జయమ్మ, శారద, నరసమ్మ, ఉషారాణి, మాధవి పాల్గొన్నారు. అలాగే అల్వాల్ ఆస్పత్రి సిబ్బంది స్వాతి, ప్రమీల, రేణుక, రాధిక, సహనాజ్ తో పాటు నర్సులు మరియు ఆశా వర్కర్లు కూడా పాల్గొన్నారు.

# రైతు ఖాతాల్లోకి జమ కానున్న మొక్కజొన్న రూపాయలు



**కేశంపేట మార్చి 6 (ప్రజా జ్యోతి)** రెండు రోజులలో రైతుల ఖాతాలో డబ్బులు జమహర్షం వ్యక్తం కేశంపేట మండల కాంగ్రెస్ నేతలుమార్క్ ఫెడ్, సింగిల్ విండో ద్వారా రైతులు విక్రయించిన మొక్కజొన్న రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులు వర్షాకాలంలో పండించిన మొక్కజొన్నలను వ్యవసాయ సహకార పరపతి సంఘం ద్వారా గత మూడు నెలల క్రితం విక్రయించారు. అందులో రెండు నెలల క్రితం కొంతమంది రైతులకు డబ్బులు పడగా 561 మంది రైతులకు రాలేదని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే విర్ల పల్లి శంకర్ దృష్టికి తతీసుకెళ్లడంతో తక్షణమే స్పందించి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లగా శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం 171 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి విడుదల చేసినట్లు వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం పనిచేస్తున్నట్లు తెలిపారు. రైతులకు మొక్కజొన్న పైసలు రావడానికి సహకరించిన ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ తో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎదురె నాగేశ్వర్, కొట్టం నరేందర్ రెడ్డి, మండల సమన్వయ కమిటీ సభ్యుడు విస కరుణాకర్ రెడ్డి, నాయకులు రావుల పెంటయ్య, పర్వతాలు, నర్సింలు, హరీశ్వర్ రెడ్డి, మనోహర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు....

# కాజాగూడా లో ఇఫ్తార్ విందులో పాల్గొన్న కొమిరిశెట్టి సాయిబాబా



**శేరిలింగంపల్లి,మార్చ్ 06 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ లో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా.ఈ కార్యక్రమంలో భాగంగా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు ముందుగా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బురాన తాహెర్,ఖాదర్ ఖాన్,మక్బూల్,అజయ్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఓల్డ్ బోయిన్ పల్లి మల్లికార్జున కాలనీలో ఘనంగా ఇఫ్తార్ విందు

### ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్



**బోయిన్ పల్లి, మార్చి 06. (ప్రజా జ్యోతి):**పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఓల్డ్ బోయిన్ పల్లి మల్లికార్జున కాలనీ రోడ్ నెంబర్ 5లో శుక్రవారం డైమండ్ హౌస్ కిరాణా షాప్ యజమానులు సాబీర్, ఆసిఫ్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఉపవాస దీక్ష విరమించి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో బోయిన్ పల్లి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ నరేందర్ గౌడ్, టిపిసిసి అధ్యక్షుడు దండుగుల యాదగిరి, బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ మక్కల నర్సింగరావు,262 డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, స్కైలాబ్, షాహిన్షా తదితరులు పాల్గొన్నారు. అతిథులు మాట్లాడుతూ రంజాన్ మాసం శాంతి, సౌభ్రాతృత్వం పరస్పర సహకారానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ పవిత్ర మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం సోదరులు, కాలనీ

## అగ్ని ప్రమాదాలపై అప్రమత్తమే రక్షణ

### - చేవెళ్ల అగ్నిమాపక కేంద్రం ఎస్ఎఫ్‌వో రవీందర్ రెడ్డి

### - శ్రీ సాయి చైతన్య పాఠశాలలో అగ్నిమాపక మాక్ డ్రిల్

**చేవెళ్ల మార్చి 06(ప్రజా జ్యోతి):** అగ్ని ప్రమాదాలపై ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని చేవెళ్ల అగ్నిమాపక కేంద్రం ఎస్ఎఫ్‌వో రవీందర్ రెడ్డి సూచించారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సాయి చైతన్య



పాఠశాలలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తక్షణం ఎలా స్పందించాలో అగ్నిమాపక సిబ్బంది విద్యార్థులకు వివరించారు. మంటలు చెలరేగిన సమయంలో వాటిని ఎలా అదుపులోకి తేవాలో ప్రదర్శనతో చూపించి, విద్యార్థుల చేత కూడా ఆచరణలో చేయించారు. అగ్ని ప్రమాదాలు చోటుచేసుకున్నప్పుడు అధైర్య పడకుండా వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వాలని సూచించారు. వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## శ్రీ రామ రహిత సత్యనారాయణ స్వామి వారి రథోత్సవ వేడుకలో పాల్గొన్న మందుముల పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్, మార్చి 6 ప్రజా జ్యోతి** రామాంతపూర్ ఇందిర నగర్ లో శ్రీ రామ రహిత సత్యనారాయణ స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా రథోత్సవ వేడుక సాయంత్రం అంగ రంగ వైభవంగా,కన్నుల పండుగగా జరిగింది.స్వామి వారి రథోత్సవ వేడుకకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి విచ్చేసి శ్రీ సత్యనారాయణ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.తదనంతరం పరమేశ్వర్ రెడ్డి భక్తులందరికీ అభివాదం చేస్తూ.. భక్తులతో కలిసి నడుస్తూ స్వామి వారి రథోత్సవ వేడుకలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఈ ఓ విజయ భారతి ,దేవాలయ ధర్మకర్త నర్సింహ రెడ్డి రఫీక్ తాఫిక్ ,గరిక సుధాకర్,వళ్ళపు శ్రీకాంత్ యాదవ్ భాస్కర్ గంగపుత్ర ,సందీప్,నామ్ రాజీ రెడ్డి,ఉపేందర్ రెడ్డి భాస్కర్ బుల్లెట్ అశోక్,అంబికా,చీమ కన్నుల జంగయ్య,పూస సత్తి అన్న,శామ్యూల్,చింటూ,ముత్యాల బాబు,సచిన్,రామ్

# అధికారుల పరిపాలన లోపం!

### మౌలిక సదుపాయాల కల్పనలో వైఫల్యం

### మేడ్చల్ సర్కిల్ పరిధిలో అడుగడుగునా ఇబ్బందులు

### అధికారులపై మండిపడుతున్న స్థానికులు



**మేడ్చల్, మార్చి 6 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ సర్కిల్ పరిధిలో ప్రజలకు అధికారులు మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలమయ్యారా అంటే అవుననే చెప్పాలి. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నచందంగా క్షేత్రస్థాయిలో పరిస్థితి ఉందని స్థానిక ప్రజలు అధికారులపై మండిపడుతున్నారు. రోడ్లపై గుంతలు, పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు, ఎక్కడపడితే అక్కడ చెత్త కుప్పలు మేడ్చల్ సర్కిల్ పరిధిలో సాధారణమైన విషయమనే చెప్పవచ్చు. గ్రేటర్లో విలీనం తర్వాత పరిస్థితి మరింత అధ్వానంగా మారిందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. మేడ్చల్, పూడూరు కిష్టాపూర్ డివిజన్ పరిధిలో ఎక్కడ పడితే అక్కడ డ్రైనేజీలు పొంగిపొర్లి దుర్వాసన, దోమల బెడదతో ఫీవర్ ఇక్కట్లు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. రహదారులపై డ్రైనేజీలు పొంగిపొర్లుతుంటే అవే మురికి నీళ్లలో నడిచి వెళ్లాల్సి వస్తుందని పాదాచారులు అంటున్నారు. చిన్న చిన్న సమస్యలను అధికారులు పట్టించుకోకుండా ఏసీ రూములకే పరిమితమవుతున్నారని



స్థానిక ప్రజలు అధికార యంత్రాంగంపై చివాట్లు పెడుతున్నారు.

**అడుగడుగునా ఇబ్బందులు!**

మేడ్చల్ సర్కిల్ పరిధిలో అడుగడుగునా ఇబ్బందులు ఉన్నప్పటికీ వాటిని పరిష్కరించడంలో అధికారులు వైఫల్యం చెందారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. మేడ్చల్ ప్రధాన మార్కెట్లో ప్రమాదకరంగా మ్యాన్ హోల్ గుంత, బాలాజీ నగర్ కోర్టు రోడ్డులో ప్రమాదకర గుంతలు, ఎక్కడపడితే అక్కడ దర్శనమిచ్చే చెత్త కుప్పలతో అనేక ఇబ్బందులు పడుతున్నామని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొంగిపొర్లుతున్న డ్రైనేజీల కారణంగా ఇందులోను వేసవి ఉండడంతో దోమలు ఎక్కువయ్యాయని చెబుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి స్థానికంగా ఉన్న సమస్యలకు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



మేడ్చల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఉన్నారా? మేడ్చల్ డివిజన్లో రోడ్లపై గుంతలు, పొంగి పొర్లుతున్న డ్రైనేజీ సమస్యతో అనేక ఇబ్బందులకు గురవుతున్నాము. పరిస్థితులు ఇలాగే ఉంటే పరిస్థితి మరింత దిగజారుతుంది. ఇప్పటికైనా డిపూ టీ కమిషనర్ స్పందించి క్షేత్రస్థాయిలో పర్యటించాలి. సమస్యలను గుర్తించి, సర్కిల్ పరిధిలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిష్కారం సూచించాలి..

**అవినాష్ చారి కానుగంటి, మేడ్చల్ డివిజన్ స్థానికుడు.**

# ప్రజాభవన్‌లో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక

### - 99 రోజుల కార్యాచరణ సదస్సులో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**బోయిన్ పల్లి, మార్చి 6. (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమానికి సంబంధించిన కార్యాచరణ సదస్సు శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజహరుద్దీన్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం దృష్ట్యా ఇంత గొప్ప కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కంటోన్మెంట్ నియోజకవర్గంలో జాబ్ మేళా, స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాములు నిర్వహించాలని సూచించారు. అలాగే కొత్త బోర్‌వెల్స్ వేయడం, బెట్టింగ్ మరియు గంజాయి వంటి



అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు స్థానిక ఎమ్మెల్యేతో సమన్వయం చేసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ఎమ్మెల్యేగా ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి తన వంతు కృషి చేస్తానని శ్రీగణేష్ తెలిపారు.

## వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన

### -ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ రఘునాథ్ రెడ్డి

**శేరిలింగంపల్లి, మార్చ్ 06 (ప్రజాజ్యోతి):**రాజ్యసభ సభ్యునిగా నామినేషన్ దాఖలు చేయనున్న సీఎం చీఫ్ అడ్వైజర్ వేం నరేందర్ రెడ్డి.రాజ్యసభ సభ్యునిగా తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపిక చేయబడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని వారి నివాసంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తో తోటి కార్పొరేటర్లు, సీనియర్ నాయకలుతో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... పార్టీలో కష్టపడితే అవే అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు కార్పోరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# కన్నులపండువగా శ్రీ వేంకటేశ్వరుని కల్యాణం

**– తలకొండపల్లి మార్చ్06 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామంలో ప్రతి ఏటా జరిగే బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం కన్నులపండువగా శ్రీ వేంకటేశ్వర స్వామి తిరుకల్యాణోత్సవము అంగరంగ వైభవంగా వేదపండితుల రామాచార్యులు,గోపాలచార్యుల వేదమంత్రోచనాల మధ్య ఆలయ చైర్మన్ చైర్మన్ లట్టుపల్లి రాజకుమార్ రెడ్డి దంపతులచే ఘనంగా నిర్వహించారు.బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన కల్యాణోత్సవంలో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయం ఎదుట ఏర్పాటు చేసిన వేదికపై ఉత్సవ మూర్తులను ఆశీనులను చేశారు.కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి కళ్యాణాన్ని తిలకించి పులకించారు.అంతకుముందు స్వామివారి ఉత్సవ విగ్రహాలను గరుడవాహనంపై పల్లకిలో ఊరేగిస్తూ నిర్వహించిన ఎదుర్కోలు ఉత్సవం కనుల పండువగా సాగింది.కళ్యాణోత్సవంలో వేలాది మంది భక్తులు హాజరై భక్తి శ్రద్ధలతో స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు.అనంతరం ఆలయ నిర్వహకులు భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు.స్వామి వారి కల్యాణోత్సవంలో గ్రామ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్,మాజీ పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి,ఆమనగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ పాపిశెట్టి రాము,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి,మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం,నాయకులు మధుసూదన్ రెడ్డి,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుమ్మరి శంకర్,మాజీ ఉప సర్పంచ్ తిరుపతి,స్వామి



గౌడ్,శంకర్ నాయక్,రామస్వామి,ఎండోమెంట్ అధికారులు వివిధ గ్రామాల భక్తులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికపై సమన్వయ సమావేశం నిర్వహణ



**మొయినాబాద్, మార్చి 06 (ప్రజా జ్యోతి)**గౌరవ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మొయినాబాద్ మండల పరిధిలోని సర్పంచులు, మండల స్థాయి అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గురించి విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మొయినాబాద్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంధ్య మాట్లాడుతూ... గ్రామ స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ సదుపాయాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.అలాగే ప్రతి గ్రామంలో ప్రజల సమస్యలను గుర్తించి వాటికి త్వరితగతిన పరిష్కారాలు చూపేందుకు అధికారులు, సర్పంచులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.ఈ సమావేశంలో మండలంలోని పలువురు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు మరియు మండల స్థాయి అధికారులు పాల్గొని కార్యక్రమం అమలుపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని అందరూ ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు,

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- మల్కాపూర్ వార్డు కౌన్సిలర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు**

**చేవెళ్ల మార్చి 06 (ప్రజా జ్యోతి):** రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలో మల్కాపూర్ వార్డులో స్థానిక కౌన్సిలర్ బక్కారెడ్డి మాధవి యాదిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉపవాస దీక్ష ముగించిన ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే ఇఫ్తార్ విందులో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం శాంతి, సహనం, సేవా భావానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో మత సామరస్యాన్ని కాపాడుతూ పరస్పర గౌరవంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి, కౌన్సిలర్ శైలజ ఆగి రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి రవీందర్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, రవీందర్, నరేందర్ గౌడ్, ఖదీర్, మోసిన్, ముస్లిం పెద్దలు, యువకులు గ్రామస్థులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికను విజయవంతం చేద్దాం

**- చేవెళ్ల ఎంపీడీవో హిమబిందు**

**- సర్పంచులు, అధికారులతో ప్రతిజ్ఞ చేయించిన ఎంపీడీవో హిమబిందు**



**చేవెళ్ల, మార్చి 06 (ప్రజా జ్యోతి):** ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని చేవెళ్ల ఎంపీడీవో హిమబిందు పిలుపునిచ్చారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్పంచులు, మండల స్థాయి అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమం లక్ష్యాలు, అమలు విధానం గురించి వివరించారు. గ్రామాల్లో ప్రజల సమస్యలను గుర్తించి త్వరితగతిన పరిష్కరించే దిశగా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ఎంపీడీవో హిమబిందు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మార్వో కృష్ణయ్య, మండల విద్యాధికారి పురన్ దాస్, ఎంపీఓ విటలేశ్వర్, ఏఈ రాజశేఖర్, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

## హౌసింగ్ బోర్డు కాలనీలో సమస్యల పరిశీలన

**- కాలనీలో పర్యటించిన ఏఈ సాహితి, కౌన్సిలర్ మనిషా అనంత్ రెడ్డి**



**చేవెళ్ల, మార్చి 06 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు హౌసింగ్ బోర్డు కాలనీలో మున్సిపల్ ఏఈ సాహితి, కౌన్సిలర్ అతెల్లి మనిషా అనంత్ రెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులో నెలకొన్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్యం, మరుగు కాలువలు, వీధి దీపాలు తదితర సమస్యలను స్థానికులు వారి దృష్టికి తీసుకొచ్చారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు ఏఈ సాహితి తెలిపారు. ఇందులో భాగంగా గుర్తించిన సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్, శేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జై సింహా రెడ్డి,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాంపూర్ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

**- సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్**

**తలకొండపల్లి మార్చ్06 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రా మాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ అన్నా రు.గ్రామంలో ఎక్కడ సమస్య ఉన్న తనకు వెంటనే సమాచారం అందించాలని వెనువెంటనే దాని పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు.వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో గ్రామ యువకులు ద్వారా మంచినీటి పైపు లైన్ రైతు వేదిక వద్ద ఉన్న సమస్యలను పరిశీలించి వెంటనే దాన్ని డమ్మీ చేసి మూసివేయాలని గ్రామ సిబ్బందికి తెలియజేశారు.గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎక్కడ సమస్య ఉన్న తన ఫోన్ నెంబర్ కు సమాచారం అందించాలని కోరార ు.సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.గ్రామ అభివృద్ధికై అందరూ సమిష్టిగా కలిసికట్టుగా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుందామని ఆయన తెలిపారు.

# విద్యార్థులే...ఉపాధ్యాయులైన వేళ



**తలకొండపల్లి మార్చ్06 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల కేంద్రములోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే.. ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. స్వపరిపాలన దినోత్సవంలో సుమారు 20మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠశాలలో విద్యా బోధన చేయడం చేసారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా భార్గవి, ఎంఈఓగా అరుణ, కలెక్టర్ గా ఐశ్వర్య, ఉపాధ్యాయులుగా అఖిల్, కిషోర్, సంజయ్, ాయికుమార్, సుహాన, శ్రీవల్లి, రక్షిత, జయశ్రీ ఉన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందజేసినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు పండుగ అంజయ్య, ఉపాధ్యాయులు ఐలయ్య, దివ్య, అండాలు, రాఘవేందర్, పుష్ప పాల్గొన్నారు.

## గ్రామ సంఘం పాలకవర్గానికి శిక్షణ కార్యక్రమం



**యాచారం, మార్చి 6 (ప్రజాజ్యోతి):** మండలం ఐకేవి భవనంలో గ్రామ సంఘం పాలకవర్గానికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణలో శాసనత్మక బాధ్యతల సంస్థాగత నిర్మాణం పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తెలంగాణ ఐబి డైరెక్టర్, సెర్ప్ నవీన్ కుమార్, ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ కరుణాకర్, డిపిఎం యాదయ్య, సెర్ప్ సీఆర్పీలు, మండల సమాఖ్య అధ్యక్షురాలు హేమలత, సీసీలు గణేష్ రాజు జయ పద్మశ్రీ జయలక్ష్మి జ జయ శంతుల సునీత శేఖర్ అకౌంటెంట్ పాల్గొన్నారు.

# కలెక్టర్ ని కలిసిన హస్తినాపురం బిజెపి నాయకులు

### హస్తినాపురం డివిజన్ అధ్యక్షులు ఎరుకుల మల్లేష్ గౌడ్



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హస్తినాపురం డివిజన్ జెడ్పి రోడ్డులో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నిర్మాణానికి ప్రభుత్వ భూమిని కేటాయించాలని హస్తినాపురం ప్రజల తరఫున పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ రాసిన లేఖను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ ప్రాంతంలో ప్రభుత్వ వైద్యశాల మరియు ప్రభుత్వ పాఠశాల అత్యవసర అవసరం ఉన్న విషయాన్ని వివరించారు. అదేవిధంగా, మీర్‌పేట్ పరిధిలో ఉన్న హస్తినాపురానికి చెందిన అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను తక్షణమే జెడ్పి రోడ్డుకు తరలించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారికి సూచించాలని కోరారు. ప్రజల ఆకాంక్ష మేరకు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను తరలించాలని గతంలో అనేకసార్లు సంబంధిత వైద్య అధికారులకు వినతిపత్రాలు అందజేసినప్పటికీ స్పందించకపోవడం అధికారుల నిర్లక్ష్యపు చర్యగా భారతీయ జనతా పార్టీ భావిస్తోంది. ఇకపై కూడా జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి నిర్లక్ష్య వైఖరిని కొనసాగిస్తే, ఆయన కార్యాలయాన్ని ముట్టడించడానికి వెనుకాడబోమని బీజేపీ పార్టీ హెచ్చరించింది. స్థానిక కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులకు మద్యం దుకాణాలను ఏర్పాటు చేయించడంలో ఉన్న శ్రద్ధ, ప్రభుత్వ వైద్యశాలను ఏర్పాటు చేయడంలో కనిపించడం లేదని ఎరుకల మల్లేష్ గౌడ్ తీవ్రంగా విమర్శించారు. కలెక్టర్ గారిని కలిసినవారులో స్టేట్ నాయకులు మాధవ రెడ్డి , జిల్లా నాయకులు, రాజు గౌడ్, జనరల్ సెక్రెటరీ, గౌని వెంకటేష్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు ప్రకాష్, డివిజన్ ఉపాధ్యక్షులు కంది శ్రీనివాస్ రెడ్డి, కిషన్ మోర్చా నాయకులు రవి గుప్తా, లక్ష్మి కాంత్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

# వంద రోజుల పాలన - వంద కార్యక్రమాల శంకుస్థాపన

**- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేపట్టిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్**

**- ముఖ్య అతిధులుగా పాల్గొన్న పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్**



**జూబ్లీహిల్స్,మార్చి6(ప్రజాజ్యోతి) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికలలో ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలుపొందిన వల్లాల నవీన్ యాదవ్ తన వంద రోజుల ప్రజాపాలనను విజయవంతగా పూర్తి చేసుకున్నారు. అధికారంలో ఉన్నా , లేకున్నా నిత్యం ప్రజా సంక్షేమం, ప్రజా శ్రేయస్సు, ప్రజల అభివృద్ధి కోరుకునే నాయకుడు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్. ఇదే నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే గా గెలుపొందిన నవీన్ యాదవ్ ప్రజా నాయకుడిగా తన బాధ్యతలను మరింత రెట్టింపుగా భావిస్తూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం మరియు నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలకుశ్రీకారం చుట్టారు.

**- వంద రోజుల పాలన - వంద కార్యక్రమాల శంకుస్థాపన :**

- జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా విజయవంతమైన తన వంద రోజుల పాలనను పునస్కరిచుకొని ఎమ్మెల్యే నవీన్ యాదవ్ వందరోజుల పాలన, వంద అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన అనే కార్యక్రమాన్ని శుక్రవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ముఖ్య అతిధులుగా పాల్గోని వంద శంకుస్థాపనల కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే నవీన్ యాదవతో కలసి సోమాజిగూడ డివిజన్ శ్రీనగర్ కాలనీలో 14 ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీలు, పార్కులు, కమ్యూనిటీ హాల్, స్మశాన వాటిక, రిటైనింగ్ వాల్, డ్రింకింగ్ వాటర్ లైన్‌ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులతో కాలనీ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రావడంతో పాటు ప్రాంత అభివృద్ధికి కొత్త దిశ ఏర్పడుతుందని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీశైలంయాదవ్, స్థానిక మాజీ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్, రహమత్ నగర్ మాజీ కార్పొరేటర్ సి.ఎన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు భవాని శంకర్, నాగార్జున రెడ్డి, గొంతు సాయినాథ్ యాదవ్, లతో తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికకు పటిష్ట కార్యాచరణ: ఎంపీడీవో రాధారాణి

**- 99 రోజుల యాక్షన్ ప్లాన్ విజయవంతం చేయాలి**

**- సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం**

**యాచారం, మార్చి 6 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి అర్హులందరికీ మరింత వేగవంతం చేసేలా ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను అధికారులు ప్రజాప్రతినిధుల సమన్వయంతో సమర్థవంతంగా విజయవంతం చేయాలని ఎంపీడీవో రాధా రాణి చెప్పారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం ఎంపీడీవో రాధా రాణి ఆధ్వర్యంలో సర్పంచులతో, పంచాయతీ కార్యదర్శులతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు దాదాపు పది అంశాలపై యాక్షన్ ప్లాన్ పై దృష్టి సారించనున్నట్లు చెప్పారు. పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యం, అరైవ్ - అలైవ్, సంక్షేమం, పిల్లల భద్రత మరియు రక్షణ - డ్రగ్స్ నిర్మూలన, వ్యవసాయం, విద్య, యూత్ అండ్ స్పోర్ట్స్, మహిళా సాధికారత, పర్యావరణం ఇతర పలు అంశాలపై ఆయా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పర్యవేక్షించనున్నట్లు చెప్పారు. ఆయా శాఖల



అధికారులు నోడల్ అధికారుల పర్యవేక్షణలో 99 రోజుల యాక్షన్ ప్లాన్ జరగనున్నట్లు చెప్పారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కొనసాగనున్నట్లు చెప్పారు. అన్ని కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచులు, తహసిల్దార్ అయ్యప్ప, సి ఐ నందీశ్వర్ రెడ్డి, ఎంపీఓ రవినాథ్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## గాయత్రీ నగర్ వాసుల వరద ముంపు

# సమస్యకు శాశ్వత పరిష్కారం

**- మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**



**అమీర్ పేట్,మార్చి6(ప్రజాజ్యోతి) :** నాలాపై ఆక్రమణలను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అమీర్ పేట డివిజన్ గాయత్రీ నగర్ లో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించారు. స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో గాయత్రీ నగర్ ఎగువ నుండి వచ్చే వరద నీటితో ముంపునకు గురై స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సమస్య తీవ్రతను గుర్తించిన నాటి మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కృషితో నాలా అభివృద్ధి, నిర్మాణ పనులు చేపట్టారు. ఇప్పటికే పలు పర్యాయాలు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి పనులు వేగంగా జరిగేలా పర్యవేక్షణ చేశారు. ఇప్పటికే 80 శాతంకు పైగా పనులు పూర్తయ్యాయి. శుక్రవారం ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల పురోగతిని పరిశీలించారు. నాలాపై స్లాబ్ వేసిన అనంతరం ఏర్పాటు చేసిన ఆక్రమణలను చూసి వెంటనే వాటిని తొలగించాలని, భవిష్యత్ లో ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ఓపెన్ నాలాలో పూర్తిస్థాయిలో పూడిక తొలగించాలని, నాలా లో వ్యర్థాలు వేయకుండా అడ్డుకునేందుకు నాలా కు జాలి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాయత్రీ నగర్ వాసుల వరద ముంపు సమస్య ఇక శాశ్వతంగా తీరిపోయినట్లేనని చెప్పారు. ప్రస్తుతం నాలాపై స్లాబ్ పూర్తయిందని, కాలనీలో రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు అయ్యాయని, త్వరలోనే పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. స్థానిక ప్రజలు చెత్త, ఇతర వ్యర్థాలను నాలాలో వేయవద్దని కోరారు. చెత్త, ఇతర వ్యర్థాలను నాలా లో వేయడం వలన నాలాలో నీటి ప్రవాహం సక్రమంగా జరగక స్థానిక ప్రజలే ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు. రోడ్లు నాలాల అభివృద్ధి, వాటర్, డ్రైనేజీ లైన్ ల ఏర్పాటు వంటి పలు అభివృద్ధి పనులు చేపడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, జిహెచ్ఎంసి అమీర్ పేట సర్కిల్ డిఎంసి సుజాత, వాటర్ వర్క్స్ డిజిఎం ఆశిష్, శానిటేషన్ డీఈ వెంకటేష్, టౌన్ ప్లానింగ్ అధికారి రాజేశ్వరి, ఏఈ జమీల్, ఎలెక్ట్రికల్ ఏఈ మౌనిక, డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, కూతురు నర్సింహ, ఆకుల రాజు, వనం శ్రీనివాస్, హరిసింగ్, అర్జున్ గౌడ్, కాలనీ వాసి వినోద్ తదితరులు ఉన్నారు.

# ఇస్కాన్ సైబరాబాద్ ఆలయానికి జరగనున్న భూమి పూజ

**- ఈ నెల మార్చి 8న జరగనున్న కార్యక్రమం**

**- కార్యక్రమానికి హాజరుకానున్న పలువురు ప్రముఖులు**



**సోమాజిగూడ,మార్చి6(ప్రజాజ్యోతి)** : ఇస్కాన్ సైబరాబాద్ ఆలయం నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ కార్యక్రమం ఈ నెల 8 న ఆదివారము జరుగనున్నదని సైబరాబాద్ ఇస్కాన్ ఆలయ అధ్యక్షులు శ్రీరామదాసు తెలిపారు. శంకుస్థాపన కార్యక్రమం పురస్కరించుకొని శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నల్లగండ్ల గోపన్ పల్లిలోని శ్రీ రంగనాథ స్వామి ఆలయం పక్కన ఇస్కాన్ నిర్మించనున్న ఆలయ నిర్మాణానికి భూమి పూజ జరుగు తుందని చెప్పారు.
ఈ ఆలయం సమాజం మొత్తానికి మేలు చేకూర్చే వేద సాంస్కృతిక కేంద్రంగా అభివృద్ధి చేయబడుతుందని, అవసరమైన వారికి ఉచితంగా భోజనం పంపిణీ చేయడానికి మెగా అన్నదాన వంటశాల ఉంటుందని తెలిపారు. యువతకు విలువల ఆధారిత విద్య, నైపుణ్య అభివృద్ధి కోర్సులు, గోశాలలో గోవుల సంరక్షణ, ఆధ్యాత్మిక జ్ఞాన ప్రసారం, కుటుంబాలకు వేద జీవన విధానంలో మార్గదర్శనం అందించబడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి ఉన్నతమైన జీవిత లక్ష్యం, ఆధ్యాత్మిక ఆనందం కలిగించే పవిత్ర స్థలంగా ఈ ఆలయం నిలుస్తుందని చెప్పారు. అదనంగా ఈ ఆలయంలో శ్రీ శ్రీ రాధా కృష్ణ, అష్టసఖి మందిరాలు ఏర్పాటు చేయబడతాయని, ఇవి భక్తికి, ఆధ్యాత్మిక ఉత్తేజానికి పవిత్ర స్థలాలుగా సేవలందిస్తాయని తెలిపారు.

**- కార్యక్రమానికి హాజరుకానున్న ప్రముఖులు :**

- ఈ కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ, (ఎండౌమెంట్స్ మరియు అటవీ శాఖ మంత్రి), మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు (ఐటీ శాఖ మంత్రి), కొండా విశ్వేశ్వర్ రెడ్డి (పార్లమెంట్ సభ్యులు), అరెకపూడి గాంధీ (ఎమ్మెల్యే - శేరిలింగంపల్లి నియోజకవర్గం) తో పాటు ఇస్కాన్ ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, పోలీస్ అధికారులు, భక్తులు పాల్గొననున్నారని తెలిపారు. ఈ విలేఖరుల సమావేశంలో ఇస్కాన్ ప్రతినిధులు సిద్ధబాలరాం దాస, వెంకట దాస, కృష్ణ స్మరన్ దాస, ఇస్కాన్ సభ్యులు గోపరాజు శ్రీనివాస్, అరవింద్, సిద్దేశ్, దేవిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా మొయినాబాద్‌లో సమావేశం, పారిశుధ్య కార్యక్రమం

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య**

**- మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ జాకీర్ అహ్మద్**

**- మొయినాబాద్ మున్సిపాలిటీ చైర్మన్ షాబాద్ సోనియా దర్శన్**



**మొయినాబాద్, మార్చి 07 (ప్రజా జ్యోతి)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు మొయినాబాద్ మున్సిపల్ కార్యాలయం అజీజ్ నగర్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం మున్సిపాలిటీ చైర్మన్ షాబాద్ సోనియా దర్శన్ అధ్యక్షత వహించి సమావేశం అనంతరం ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలనే ఉద్దేశంతో అందరూ కలిసి ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన 99 రోజుల కార్యచరణ కార్యక్రమం ద్వారా పట్టణాలు, గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం, పారిశుధ్యాన్ని బలోపేతం చేయడం, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని వివరించారు.సమావేశం అనంతరం గండిపేట్ చెరువు సమీపంలో పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు కలిసి పరిసరాలను శుభ్రపరచి ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ మొహమ్మద్ జాకీర్ అహ్మద్, కౌన్సిలర్లు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారిలో కౌన్సిలర్ సదువు శ్రీలత రాంమచందర్ ముదిరాజ్, బేగం బీ వజీర్, బిల్లపాటి కవిత ఎల్లేష్, షాబాద్ కిషన్, అమరేందర్ రెడ్డి, ముంజగళ్ళ మాణిక్యం, చాకలి యాదగిరి, మంచె శంకరయ్య, ముడిగొండ ప్రభాకర్ యాదవ్, పల్లగొల్ల విజయలక్ష్మి, మధ్యపాగ మహేష్, అవురం విక్రమ్ రెడ్డి, గడ్డం లక్ష్మి వెంకట్ రెడ్డి, కర్రోల్ల శ్రీధర్, అప్పాల సంధ్య సురేష్ యాదవ్, జంగం గీత వనజాక్షి, పాటి పావని జగన్ మోహన్ రెడ్డి, చెగూర్ అరుణ రామకృష్ణ గౌడ్, కల్లోల జగపతి యాదవ్, గునుగుర్తి శిరీష కిరణ్, గౌడ్ల అనసూయ యాదగిరి, మొయినాబాద్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గరుగు రాజు ముదిరాజ్, ప్రియాంక, షేక్ వజీద్, సోనియా దర్శన్ మరియు పడమటి మమత రెడ్డి మోహన్ రెడ్డి మున్సిపాలిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన 99రోజుల ప్రణాళికను పకడ్బందీగా నిర్వహించాలి

## - తలకొండపల్లి ఎంపిడీఓ కె.శ్రీకాంత్.



**తలకొండపల్లి మార్చ్06 (ప్రజాజ్యోతి):** వార్చి 6 నుంచి జూన్ 12 వరకు చేపట్టే వివిధ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలపై మండల పరిషత్ సిబ్బందికి ఎంపీడీఓ కె.శ్రీకాంత్ శుక్రవారం దిశానిర్దేశం చేశారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని స్పష్టం చేశారు.తలకొండపల్లి మండలంలో మార్చ్06 నుండి జూన్ 12 వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక (99రోజులు) కార్యక్రమంపై తలకొండపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయమునందు మండల పంచాయతి కార్యదర్శులకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీకాంత్ సూచనలు ఇవ్వడం జరిగింది.మండల ప్రజా పరిషత్ కార్యలయము నందు పరిసరాల పారిశుద్ద్యంలో భాగంగా అక్కడ ఉన్న చెత్తను తొలగించడం జరిగింది.ఈ కార్యక్రమములో ఎంపిడిఓ కె.శ్రీకాంత్,ఎంపీఓ లక్పతి నాయక్,ఏపిఓ ఎమ్.కృష్ణయ్య మరియు పంచాయతి కార్యదర్శులు ఉన్నారు.అలాగే క్రొత్తగా ఎన్నిక కాబడిన వార్డు సభ్యుల మొదటి విడత శిక్షణా కార్యక్రమము నీటితో ముగుస్తుందని వారికి శిక్షణ కార్యక్రమము పూర్తి కాబడిన వారందరికి సర్టిఫికేట్ అందజేయబడుతుందని ఎంపిడిఓ కె.శ్రీకాంత్ తెలిపారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**తలకొండపల్లి మార్చ్06 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్ పల్లి గ్రామానికి చెందిన గోదా అజయ్ గౌడ్ అనారోగ్యంతో అకస్మాత్తుగా ఇటివల పరమపదించారు.గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దరువుల అశోక్ శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.వారికి తక్షణ సహాయంగా 25 కిలోల బియ్యం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శానమౌని భూపాల్,మాజీ వార్డు సభ్యులు పట్టే బార్ల రామస్వామి,బోదాసు కృష్ణయ్య,ఎడ్ల చెన్నయ్య నాయకులు దరువుల సుజీవ,శానమోని సంతు,శానముని శేఖర్,బోయ శ్రీను,సప్పిడి నరసింహ,దరువుల లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

# వార్డు సమస్యలపై క్షేత్రస్థాయిలో పర్యటన

**- స్థానికులతో మాట్లాడి సమస్యల వివరాలు సేకరణ**

**- 99 రోజుల కార్యాచరణలో దశలవారీ పరిష్కారం: ఏఈ సాహితి**



**చేవెళ్ల మార్చి 06 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు రంగారెడ్డి నగర్ కాలనీలో మున్సిపల్ ఏఈ సాహితి, కౌన్సిలర్ క్రిష్ణనాయక్‌తో కలిసి శుక్రవారం పర్యటించారు. వార్డులో ఉన్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్యం, మరుగు కాలువలు, వీధి దీపాలు తదితర సమస్యలను కాలనీవాసులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ప్రజా పాలన-- ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో గుర్తించిన సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని ఏఈ సాహితి తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

# రోడ్డు పునరుద్ధరణ ప్రశంసనీయం

**సర్పంచ్ బెల్లీ అశోక్**

**సర్పంచ్ ఆధ్వర్యంలో రాంనాథ్ రెడ్డికి సన్మానం**

**స్వచ్ఛంద సేవల ఆవశ్యకతను గుర్తించాలి**




**యాచారం, మార్చి 6 (ప్రజాజ్యోతి):** ప్రజా ఉపయోగ పనులకు దోహదం డుతున్న సేవలను అభినందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సర్పంచ్ బెల్లీ అశోక్ అన్నారు. మాల్ గ్రామపంచాయతీ పరిధిలోని రోడ్డంతా గుంతలమయం కావడ తో ప్రయాణికుల, వాహనాల ఇబ్బందుల దృష్ట్యా దెంది రాంనాథ్ రెడ్డి గుంతలమయమైన రోడ్డులో మట్టి వేయించి రోడ్డును పునరుద్ధరింపజేశారు. ప్రయాణికులకు మేలు కలిగేలా రోడ్డు మరమ్మతులు చేయించిన రామ్ నాథ్ రెడ్డి ని గ్రామపంచాయతీ తరఫున సర్పంచ్ బెల్లి అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాని ంచారు. సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రజా ఉపయోగ పనుల నిర్వహణలో స్వచ్ఛంద ంగా ముందుకు రావడం అభినందనీయమని సర్పంచ్ రాంనాథ్ రెడ్డిని ప్రశంసించారు. ప్రజలకు స్వచ్ఛందంగా అందజేస్తున్న సేవల్ని గుర్తించాల్సిన అవసరం ఉంద న్నారు. విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు దేరంగుల ఈశ్వర్ తదితరులు ఆయనను సన్మానించిన వారిలో ఉన్నారు.

# పరిగి నుండి ఉమ్రా యాత్రకు షబ్బీర్ టూర్స్ ప్రత్యేక రాయితీ ప్యాకేజీ..

- ప్రస్తుత ప్యాకేజీలపై రూ.50 వేల ప్రత్యేక డిస్కౌంట్
- జిల్లా హజ్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ అన్వర్ హుస్సేన్ (అన్వర్ సేఠ్)




**పరిగి, మార్చి 06 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణం నుండి పవిత్ర ఉమ్రా యాత్రకు వెళ్లే వారికి షబ్బీర్ టూర్స్ అండ్ ట్రావెల్స్ ప్రత్యేక రాయితీ ప్యాకేజీని ప్రకటించింది. ఈ విషయాన్ని సంస్థ పరిగి సహాయజమాని, రంగారెడ్డి జిల్లా హజ్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ అన్వర్ హుస్సేన్ (అన్వర్ సేఠ్) తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన షబ్బీర్ టూర్స్ అండ్ ట్రావెల్స్ పరిగి బ్రాంచ్ ద్వారా వికారాబాద్ జిల్లా అలాగే పరిసర ప్రాంతాల వారికి తక్కువ ధరల్లో పూర్తి సదుపాయాలతో ఉమ్రా సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుత ప్యాకేజీలపై రూ. 50 వేల వరకు ప్రత్యేక డిస్కౌంట్ ఇస్తున్నట్లు వెల్లడించారు. "ఈ ఆఫర్ మార్చి 1 నుండి పరిమిత కాలానికి మాత్రమే అందుబాటులో ఉండగా" అడ్వాన్స్ బుకింగ్స్ ఇప్పటికే ప్రారంభమయ్యాయని, జూన్ నెలలో మొదటి బ్యాచ్ ప్రయాణం ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల వారు 8374021847, 9010541020 9985937124 నంబర్లకు సంప్రదించవచ్చు లేదా పరిగి బ్రాంచ్ కార్యాలయాన్ని ప్రత్యక్షంగా కలవవచ్చు అని సూచించారు.

## డ్రగ్స్‌కు కట్టడి... యువత భవిష్యత్తు కాపాడాలి: మోమిన్ పేట్ లో పోలీసుల విస్తృత అవగాహన కార్యక్రమాలు




**మోమిన్ పేట్ మార్చి6 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ ఆదేశాలు మరియు తెలంగాణ డీజీపీ మార్గదర్శకత్వంలో, ఈగల్ ఫోర్స్ తెలంగాణ ఆధ్వర్యంలో, వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహా మెహ్రా ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా మోమిన్ పేట్ మండలంలో డ్రగ్స్ నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. "పిల్లల భద్రత -- డ్రగ్స్‌కు అడ్డుకట్ట" అనే అంశంపై మోమిన్ పేట్ మండలంలోని మేకవనంపల్లి, ఎన్కతల, మొరంగపల్లి గ్రామాల పాఠశాల ప్రాంగణాలలో విద్యార్థులు మరియు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా మోమిన్ పేట్ రైతు వేదిక వద్ద కూడా సమావేశం నిర్వహించి మత్తు పదార్థాల వల్ల కలిగే ప్రమాదాలపై వివరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ యువత మరియు విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడకుండా సమాజంలోని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాకుండా కుటుంబాలు మరియు సమాజాన్ని కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుందని తెలిపారు. ప్రజలు తమ పరిసరాల్లో మత్తు పదార్థాలకు (నార్కోటిక్స్) సంబంధించిన ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే ఆంటీ నార్కోటిక్స్ టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు సమాచారం ఇవ్వాలని లేదా 8712671111 వాట్సాప్ నెంబర్‌కు వివరాలు పంపాలని సూచించారు. సమాచారం అందించిన వారికి తగిన పారితోషికం అందజేయబడుతుందని, వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ నార్కోటిక్స్ (ఈగల్ ఫోర్స్) సీతారాం, డీఎస్పీ ఈగల్ ఫోర్స్ ఉపేందర్, మోమిన్ పేట్ సర్కిల్ సీఐ జి. వెంకట్, స్థానిక ఎక్సైజ్ శాఖ అధికారులు, ఎంపీడీవో, ఎంఆర్ఓ మోమిన్ పేట్ , సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజా సంఘాల నాయకులు మరియు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మోమిన్ పేట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ భరత్ భూషణ్ తెలిపారు.

# యువత స్వయం కృషితో అన్ని రంగాల్లో ఎదగాలి

- మక్తమాదారంలో కిరాణా జనరల్ స్టోర్ ను ప్రారంభించిన డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా



**తలకొండపల్లి/కడ్తాల్ మార్చ్06 (ప్రజాజ్యోతి):** చదువుకున్న యువతీ యువకులు స్వయంకృషితో అన్ని రంగాలలో ఎదగాలని డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. కడ్తాల్ మండలంలోని మక్త మాదారం గ్రామానికి చెందిన దుర్గాని రమ్య నరసింహ ఏర్పాటు చేసుకున్న కిరాణా జనరల్ స్టోర్ ను డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయంకృషితో ఎదగడం ఎంతో గొప్ప విషయమని అలా స్వయంకృషితో ఎదగాలని దృఢ నిశ్చయంతో రమ్య నరసింహ ఏర్పాటు చేసుకున్న కిరాణా జనరల్ స్టోర్ ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. వ్యాపారంలో ఉన్న మెలుకువలు పాటించి నాణ్యమైన సరుకులను వినియోగదారులకు అందిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. రమ్య నరసింహ దంపతులను గంప వెంకటేష్ గుప్తా శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సులోచన సాయిలు, మాజీ ఎంపిటిసి బండి మంజుల చంద్రమౌళి, వార్డు సభ్యులు యాదగిరి, శ్రీకాంత్, గ్రామ యువకులు జంగయ్య, యాదగిరి, చందు, కిషన్, సురేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలి

- శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్




**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 6 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ తెలిపారు. శుక్రవారం రంగారెడ్డి కలెక్టరేట్‌లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన అధికారులకు ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సభలో శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల పాటు చేపడుతున్న ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరించడంపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. శాసన మండలి చీఫ్ విప్ డా. పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రేషన్ కార్డులు, గృహాల వంటి సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తున్నామని చెప్పారు. జిల్లాలో నాలుగు నియోజకవర్గాలకు నోడల్ అధికారులను నియమించామని, అనంతగిరి ఈకో పార్క్ అభివృద్ధి, గ్రామాల్లో నీటి సమస్య పరిష్కారం, గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య, శంకరయ్యతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం 2కె రన్"

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా,




**కొడంగల్ మార్చ్ 6 ప్రజా జ్యోతి న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం"లో భాగంగా, 5వ థీమ్ అయిన "పిల్లల భద్రత -- డ్రగ్స్ కు అడ్డుకట్ట" అంశంపై కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో భారీ స్థాయిలో 2ఖ రన్ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర జూూ+ూజు టీం గౌరవ డైరెక్టర్ శ్రీ సందీప్ శ్యాండిల్య గారి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా గారు జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తూ డ్రగ్స్ రహిత తెలంగాణ అనే నినాదాలతో యువత ముందుకు సాగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాల్సిన నేటి విద్యార్థులే రేపటి భారత పౌరులని, వారిని మాదకద్రవ్యాల మహమ్మారి నుండి కాపాడుకోవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, యువత తమ శక్తిని క్రీడలు, విద్య మరియు ఇతర నిర్మాణాత్మక కార్యక్రమాల వైపు మళ్లించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈగల్ టీం విభాగాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఎక్కడైనా డ్రగ్స్ సరఫరా లేదా వినియోగం జరుగుతున్నట్లు సమాచారం ఉంటే భయపడకుండా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. డ్రగ్స్ వ్యాపారంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని, యువత భవిష్యత్తును కాపాడటమే పోలీస్ శాఖ, ఈగల్ టీమ్ ల ప్రధాన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.

మహిళలు విద్య, ఉద్యోగం, క్రీడలు మరియు ఇతర రంగాల్లో రాణించి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ అవగాహన కార్యక్రమం కేవలం కొడంగల్‌కే పరిమితం కాకుండా, వికారాబాద్ జిల్లాలోని 20 పోలీస్ స్టేషన్ల పరిధిలోని 76 గ్రామాలలో విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో అవగాహన ర్యాలీలు, సమావేశాలు, విద్యాసంస్థల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతలో డ్రగ్స్ పై చైతన్యం తీసుకువస్తున్నామని పేర్కొన్నారు.

డ్రగ్స్ నియంత్రణలో పోలీస్ -- ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం శ్రద్ధ వహించాలని, విద్యాసంస్థలు కూడా విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ సూచించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ నడుం బిగించి "డ్రగ్స్ రహిత తెలంగాణ" లక్ష్యంగా కలిసి పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. ంఈ కార్యక్రమంలో జూూ+ూజు టీం అదనపు ఎస్పీ కృష్ణ మూర్తి, జిల్లా అదనపు ఎస్పీ దీ. రాములు నాయక్, పరిగి ఱూ్రా శ్రీనివాస్, డీటీసీ ఱూ్రా శ్రీనివాసులు, ూ= ఱూ్రా వీరేష్, కొడంగల్ వీ=ూ రాంబాబు, ఎంపీడీఓ ఉష అరి , వీజూూ రాం రెడ్డి , మునిసిపల్ ఛైర్మన్ ప్రశాంత్, మునిసిపల్ కమిషనర్ బలరాం నాయక్, ఈగిల్ టీం సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువజన సంఘాలు మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**-ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లక్ష్యసాధనకు చేరుదాం**
**-తాండూరు డిఎస్పి నర్సింగ్ యాదయ్య**
**-నార్కోటిక్స్ సిఐ భాస్కర్ రెడ్డి**
**-తాండూర్ ఎక్సైజ్ సీఐ రాణి**



**తాండూరు మార్చ్ 6 ప్రజా జ్యోతి :-** డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు అందరూ భాగస్వాముల అవ్వాలని తాండూర్ డీస్పీ నర్సింగ్ యాదయ్య, నార్కోటిక్స్ సిఐ భాస్కర్ రెడ్డి, తాండూరు ఎక్సైజ్ సిఐ రాణి విద్యార్థులకు స్థానిక యువకులకు పిలుపునిచ్చారు.శుక్రవారం రోజు తాండూర్ పట్టణంలోని సమద్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ పోలీస్ శాఖ డిజిపి, వికారాబాద్ ఎస్పీ స్నేహ మెహ్రా ల సూచనల మేరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామని చెప్పారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.ముఖ్యంగ చిన్న పిల్లల భద్రత




కోసం డ్రగ్స్ మహమ్మారి కి అడ్డుకట్ట వేద్దామనే అంశంపై అందరి సహకారం ఉండాలన్నారు. ఇందులో భాగంగా తాండూర్ పట్టణంతో పాటు అంతారం ప్రాథమికోన్నత పాఠశాల ప్రాంగణాలలో విద్యార్థులు గ్రామ ప్రజలకు ప్రత్యేక అవగాహన కల్పించామని చెప్పారు. ఎక్సైజ్ శాఖ అధికారులు మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల కలిగే అనేక రకాల అనారోగ్యాలు దరి చేరుతాయని వివరించారు.యువత, విద్యార్థులు కనీస అవగాహన లేని విధంగా మత్తు పదార్థాల బారిన పడే అవకాశం ఉందని హెచ్చరించారు. సమాజంలోని ప్రతి ఒక్కరు కూడ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని సూచించారు. డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాకుండా కుటుంబాలు, సమాజాన్ని కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుందని హెచ్చరించారు.ప్రజలు తమ పరిసరాల్లో మత్తు పదార్థాలకు సంబంధించిన ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే యాంటీ నార్కోటిక్స్ టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు గాని 8712671111 వాట్సాప్ నెంబర్ కు తగిన వివరాలు పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ ఎంపీడీఓ విశ్వ ప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారి,పట్టణ ఎస్సై అంబర్య, తాండూర్ మండలానికి చెందిన పలు శాఖల అధికారులు,స్థానిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజా సంఘాల నాయకులు, స్థానిక ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్ లు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం మనందరి లక్ష్యం కావాలి

**యాలాల్ మార్చ్ 6 ప్రజా జ్యోతి**ప్రభుత్వ ఆదేశాలు మరియు డీజీపీ తెలంగాణ పోలీస్ మార్గదర్శకత్వంలో, అలాగే ఈగల్ ఫోర్స్ తెలంగాణ ఆధ్వర్యంలో మరియు స్నేహ మెహ్రా ఖ్రూ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వికారాబాద్ జిల్లా ఆదేశాల మేరకు ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా మోమిన్పేట్ మండలంలో డ్రగ్స్ నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడినవి. ఈ కార్యక్ర మాలు "పిల్లల భద్రత -- డ్రగ్స్ కు అడ్డుకట్ట" అనే అంశంపై నిర్వహిం చబడి నవి. యాలాల మండలంలోని రాస్నాశీ, అగనూరు, గ్రామాల పాఠశాల ప్రాంగణాలలో విద్యార్థులు మరియు రాజీవ్ కాలనీ, ఇందిరమ్మ కాలనీగ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలపై వివరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ యువత మరియు విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడకుండా సమాజంలోని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాకుండా కుటుంబాలు మరియు సమాజాన్ని కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుందని తెలిపారు. ప్రజలు తమ పరిసరాల్లో మత్తు పదార్థాల (నార్కోటిక్స్)కు సంబంధించిన ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే ఆంటీ నార్కోటిక్స్ టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు సమాచారం ఇవ్వాలని, లేదా 8712671111 వాట్సాప్ నెంబర్ కు వివరాలు పంపాలని సూచించారు. సమాచారం అందించిన వారికి తగిన




పారితోషికం ఇవ్వబడుతుందని, వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో -- సి ఐ నార్కోటిక్స్ (ఈగల్ ఫోర్స్) , ప్రవీణ్ కుమార్-- టాస్క్ ఫోర్స్ సీఐ అన్వర్ భాషా , అలాగే స్తానిక మండల ఎక్సైజ్ శాఖ అధికారులు ,ఎంపీడీవో, ఎంఆర్ఓ, ఎంఈఓ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు-- విజయవంతం చేసినా ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపడమైనది.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

**-ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగస్వాములవుదాం**
**-చెంగోల్ గ్రామ సర్పంచ్ నర్సమ్మ**




**తాండూరు మార్చ్ 6 ప్రజా జ్యోతి:-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99 రోజులలో అనేక మార్పులు తీసుకురావాలనే లక్ష్యంతోనే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని చెప్పారు. తాండూరు మండలం చెంగోల్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి గ్రామ సర్పంచు నర్సమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు స్థానిక పాఠశాలలు, ప్రభుత్వం ద్వారా నిర్వహించే వివిధ విభాగాలలో పరిశుభ్రత పై ప్రత్యేక అవగాహన కల్పించడం జరిగిందని చెప్పారు. అదేవిధంగా గ్రామ పరిపాలనలో అందరూ భాగస్వామ్యంతో ముందుకు నడవవలసిన అవసరం ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిత, వార్డు సభ్యులు స్థానిక ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## గుండాల్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

**దోమ మార్చి 06 ( ప్రజా జ్యోతి )**




: వికారాబాద్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ స్నేహ మెహ్రా , పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు శుక్రవారం దోమ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుమ్డాల్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇన్చార్జ్ నర్సిములు సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులకు అలాగే ఉపాధ్యాయులకు మహిళలపై జరిగే నేరాలు,నిర్భయ చట్టం, పోక్సో చట్టం గురించి వివరించారు.అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించే డయల్ 100, షీ టీం హెల్ప్లైన్ 181, సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.అలాగే బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్,మానవ అక్రమ రవాణా నివారణ,మద్యపాన నిషేధం,బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాలపై జాగ్రత్తలు,గంజాయి నిర్మూలన,డ్రగ్స్ నిషేధం, సైబర్ నేరాలపై (హెల్ప్లైన్ నం: 1930) తీసుకోవాల్సిన చర్యల గురించి విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. మల్లారెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థులు,షీ టీం సభ్యులు సావిత్రి,శోభ పాల్గొన్నారు.

## పోలీసులతో సమన్వయానికి కేసారం గ్రామ ప్రతినిధుల ముందడుగు -- ఎస్సై భరత్ భూషణ్‌ను కలిసిన సర్పంచ్




**మోమిన్‌పేట్. మార్చి 6 (ప్రజా జ్యోతి)**మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై భరత్ భూషణ్‌ను కేసారం గ్రామ సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య ఆధ్వర్యంలో వార్డు మెంబర్లు, గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై భరత్ భూషణ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రజల సమస్యల పరిష్కారంలో ఎప్పటికప్పుడు సహకరించాలని సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య కోరారు. గ్రామ ప్రజల సహకారంతో చట్టాన్ని కాపాడుతూ శాంతి భద్రతలను మరింత బలోపేతం చేస్తానని ఎస్సై భరత్ భూషణ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కేసారం గ్రామ వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేసారం లో ఐదు గ్రామాలకు వాటర్‌షెడ్ ప్రణాళిక -- నాబార్డ్ అధికారుల పరిశీలన, గ్రామసభ ఆమోదం పాల్గొన్న అధికారులు




**మోమిన్‌పేట్ మార్చి 6 (ప్రజాజ్యోతి)** =జూాణ సంస్థ ఆధ్వర్యంలో కేసారం, పల్లెగుట్ట తండా, సయ్యద్ అలీ పూర్ ,ఎంకేపల్లి , వీర్లపల్లి గ్రామాలను కలిపి వాటర్‌షెడ్ ప్రాజెక్ట్ మంజూరు కోసం రూపొందించిన ప్రణాళికను నాబార్డ్ (చీూదీూ=ణ) అధికారులకు పంపించారు. ఈ ప్రణాళికను పరిశీలించడానికి నాబార్డ్ వికారాబాద్ జిల్లా డీడీఎం శ్రీ హర్ష రఘురామ్ మరియు నాబార్డ్ సీనియర్ కన్సల్టెంట్ శ్రీమతి అర్చన ఈ రోజు కేసారం గ్రామాన్ని సందర్శించారు.
ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కిష్టయ్య ఆధ్వర్యంలో, వాటర్‌షెడ్ చైర్మన్ లాయక్ అలీ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. సమావేశంలో =జూాణ సంస్థ సీఈఓ నవీన్ కుమార్ ప్రణాళిక వివరాలను గ్రామస్తులకు చదివి వినిపించారు. ఈ ప్రణాళికలో భాగంగా భూగర్భ జలాల పెంపుదల, భూసంరక్షణ, వ్యవసాయ ఉత్పత్తి పెంపుదల, పచ్చదనం అభివృద్ధి, గ్రామస్తుల జీవనోపాధులను మెరుగుపరిచే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు.ప్రణాళిక వివరాలను విన్న గ్రామ రైతులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేసి గ్రామసభ ద్వారా ఈ ప్రణాళికను ఏకగ్రీవంగా ఆమోదించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, వాటర్‌షెడ్ కమిటీ సభ్యులు, వార్డు మెంబర్లు, =జూాణ సంస్థ సిబ్బంది, రైతులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈ మాయదారి డ్రగ్స్ మహమ్మారిని రాష్ట్రం నుండి తరిమికొడదాం

**యాంటీ నార్కోటిక్స్ ఏసిపి రమేష్ కుమార్**




**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మార్చ్ 06** : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ టి.జి.ఎన్.ఏ.బి ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని కులకచర్ల, చౌడాపూర్ ఉమ్మడి మండలాల ఎస్సై రమేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు అయినటువంటి యాంటీ నార్కోటిక్స్ ఎసిపి రమేష్ కుమార్ మాట్లాడుతూ...సమాజానికి పట్టిన చీడపురుగు లాంటి డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయవలసిన అవసరం ఎంతో ఉందంటూ,డ్రగ్స్ వినియోగం దుష్ప్రభావాల గురించి యువతకు పరిజ్ఞానం కల్పించేందుకు సోషల్ మీడియాతో పాటు పాఠశాలలో కళాశాలలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. గ్రామ ప్రజలు,విద్యార్థులు,యువకులు డ్రగ్స్ రహిత సమాజమును నిర్మించడానికి తమ బాధ్యతగా భావించి మత్తు పదార్థాల బారిన పడకుండా యువతను బంగారు భవిష్యత్తులో నడిచే విధంగా సూచించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల తహసిల్దార్ వెంకటేశ్వర్లు ,ఎంపీడీవో సోమలింగం,మెడికల్ ఆఫీసర్ కిరణ్,చౌడాపూర్ గ్రామ సర్పంచ్ నవీన్,మందిపాల్ సర్పంచ్ నాగరాజ యాదవ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్ కుమార్,మండల యువ నాయకులు బందయ్య,గోపాల్,శ్రీనివాస్,రాజు ఉపసర్పంచ్ రాజు,వార్డు మెంబర్లు,ఉపాధ్యాయ బృందం ,గ్రామ ప్రజలు,యువకులు,విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.